హైదరాబాద్ వార్త

ప్రవళిక ఆత్మహత్య కేసులో ఒకరిపై ఒకరు కేసులు నమోదు

చిక్కడపల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన నిరుద్యోగ యువతి మర్రి ప్రవళిక ఆత్మహత్య కేసులో చిక్కడపల్లి పోలీసులు మంగళవారం ఒకరిపై కేసులు నమోదు చేశారు. అశోక్‌నగర్‌లోలోని బృందావన్ గర్ల్స్ హాస్టల్‌లో ప్రవళిక ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్న సంఘటన అనంతరం అర్ధరాత్రి వరకు బిజెపి, కాంగ్రెస్ నేతలతో పాటు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, డిసిసి అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్ పాటు వందలాది మంది నిరుద్యోగులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడంతో పెద్దఎత్తున ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసు చేధించడంలో అలసత్వంగా వ్యవహరించినందుకుగాను ఇప్పటికే చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.నరేశ్ సస్పెండ్‌కు గురయ్యారు. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య వ్యవహారం అనంతరం సిఐ బాధ్యతగా వ్యవహరించలేదని ఉన్నతాధికారుల విచారణలో తేలడంతో నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిలియా సిఐ నరేశ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రవల్లిక ఆత్మహత్య అనంతరం జరిగిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు, నిరుద్యోగ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి అర్ధరాత్రి వరకు జరిపిన ఆందోళన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడం, అనంతరం జరిగిన పరిణామాల విషయంలో సిఐ నిర్లక్ష్యంగా వహించడంతో పాటు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు రావడంతో ఆయనపై వేటు వేశారు. ఇందులో భాగంగా ఓల్డ్ మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలానికిచెందిన శివరామ్ రాథోడ్ పాత్రపై దర్యాప్తు ముమ్మరం చేసి అతడిపై పలు సెక్షన్‌ల కింద కేసులను నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శివరామ్ రాథోడ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

ఆన్‌లైన్ లావాదేవీలపై నిఘా

గూగుల్‌పే, ఫోన్‌పే, ఇతర చెల్లింపులపై ప్రత్యేక దృష్టి

జీరో బ్యాలన్స్ ఖాతాల్లో అనూహ్యంగా పెరిగితే తిప్పలు

గత ఎన్నికలతో పోలిస్తే పెరిగిన డిజిటల్ లావాదేవీలు

హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో నోట్లకట్టలే కాదు..ఆన్‌లైన్ పేమెంట్స్ అడ్డగోలుగా జరిగినా చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి లావాదేవీలను సైతం కట్టడి చేసేందుకు పోలీసులు, ఎన్నికల అధికారులు సమాయత్తం అవుతున్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంతో పోలిస్తే ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు ఎక్కువ కావడం చిన్న చిన్న అవసరాలు గూగుల్‌పే, పోన్‌పే, ఇతర యూపిఐ యాప్‌లతో చెల్లిస్తున్నారు. ముఖ్యంగా ఇప్పఇవరకు సాధారణ లావాదేవీలు జరిగే బ్యాంకు ఖాతాల్లో ఎన్నికల నేపథ్యంలో అనూహ్యంగా నగదు బదిలీలు పెరగడం, పరిమితికి మించి డబ్బు జమ, విత్‌డ్రాలపై నిఘా ఉండనుంది. ఇందుకు బ్యాంకులు, పోలీసులు ,ఐటీ విభాగం ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయనున్నారు.

లక్ష దాటితే లెక్కచెప్పాలి.. ఎన్నికల నిమావళి ప్రకారం అధికారుల ఆధ్వర్యంలో లావాదేవీలపై నిఘా ఉంటుం ది. బ్యాంకుల్లో లక్షకు మించి డబ్బు జమ ఉపసంహరణకు సంబంధించిన లావాదే వీలుంటే కారణాలను తనిఖీ చేస్తారు. రూ.10లక్షలు మించి లావాదేవీలు ఉంటే ఆదాయపు పన్నుశాఖకు అందిస్తారు. మరో వైపు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి) ఆధ్వర్యంలో ఇప్పటికే అనుమానాస్పద లావాదేవీలపై నిఘా మొదలైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ఉంది. అనుమానాస్పద లావాదేవీ లను గుర్తించేందుకు ఎన్నికల సంఘం ఆదే శాల ప్రకారం ప్రమాణిక విధానం (స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రోసీజర్) రూపొందించారు. దీని ప్రకారం ఈ-కేవైసీ నిబంధనల ప్రకారం డబ్బుజమ, ఉపసంహరణ ,డెబిట్ ,క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులు వంటివన్నీ నిశితంగా గమనిస్తారు. చిన్న మొత్తంలో ఎక్కువ సార్లు జరిగేలా వాదేవీలను పరిశీలించేలా వ్యవస్థ అందుబాటులో ఉంది.

జీరో బ్యాలన్స్ ఖాతాలపై దృష్టి.. ప్రధానంగా జీరో బ్యాలన్స్ బ్యాంకు ఖాతాలు, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఖాతాలను నిశితంగా గమనిస్తున్నట్లు ఎన్నికల అధికారులు పోలీసులు చెబుతున్నారు. ఎన్నికల ముందు వరకు లావాదేవీలు లేకుండా ..తర్వాత అనూహ్యంగా పెరిగితే కారణాలు ఆరా తీస్తారు. గత ఎన్నికల సందర్భంగా రూ.లక్షల్లో ఖాతాలు అనుమానాస్పదంగా నగదు జమను గుర్తించామని అధికారులు ఆసమయంలో స్పష్టం చేశారు. దీనిపై ఖాతాదారుల్ని ఆరా తీయగా ఇతరులు తాత్కాలికంగా వినియోగించినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. ఎన్నికల వేళ నగదు లావాదేవీలపై అప్రమత్తంగా వ్యవరించకుంటే చిక్కులు కొని తెచ్చుకున్నట్లే.

అనుమానం పెనుభూతమై..

భార్యను హత్య చేసి తాను ఆత్మహత్యకు పాల్పడిన భర్త

రోకలిబండతో భార్య హత్య

భవనం పైనుంచి దూకి భర్త ఆత్మహత్య

భార్యాభర్తల మధ్య మనస్పర్ధలే కారణం

సంతోషి మృతదేహం (ఫైల్ ఫోటో)

రాజు మృతదేహం (ఫైల్ ఫోటో)

ఎల్.బి.నగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: భార్యను కిరాతకంగా హత్య చేసి తాను ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సంచలనం సృష్టించింది. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలే ఈ పరిణామానికి దారి తీసినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన నాగోల్, సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రాజు(40) కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన పర్సన్ కిష్టమ్మ కూతురైన సంతోషి(36)తో 15సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. నాగోల్ పరిధిలోని సాయినగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. కుమార్తె ఇంటర్ మొదటి సంవత్సరం, సాయిరాం 9వ తరగతి చదువుతున్నాడు. రాజు, సంతోష్‌ల మనస్పర్ధలు ఘర్షణకు దారితీసాయి. భార్య సంతోషపై అనుమానం ఉన్న రాజు పలుమార్లు సంతోష్‌కి ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించాడు. సోమవారం సాయంత్రం సరూర్‌నగర్ గ్రీన్‌పార్క్ కాలనీలో ఉంటున్న తన చెల్లెలు మంజుల ఇంటికి కూతురు సింధుజ, కుమారుడు సాయిరాంతో కలిసి వెళ్లారు. సోమవారం రాత్రి చెల్లెలి ఇంటిదగ్గర కుటుంబ సబ్యులతో కలిసి భోజనం చేసిన అనంతరం రాజు, సంతోషిని ద్విచక్రవాహనంపై సాయినగర్ ఇంటికి వచ్చారు. రాజు, సంతోషి మధ్య రాత్రి ఘర్షణ జరిగింది. రాజు ఆవేశంతో సంతోషి మెడను కత్తితో కోసి ఆపై పక్కనే ఉన్న రోకలి బండతో కొట్టడంతో సంతోషి అక్కడికక్కడే మృతి చెందింది. సంతోష మృతి చెందిందని గ్రహించిన రాజు గ్రీన్‌పార్క్‌కాలనీలో ఉంటున్న చెల్లెలు ఇంటికి వెళ్లి తలుపు తట్టాడు. నిద్ర మత్తులో తలుపు తీయకపోవడంతో అయోమయంగా ఉన్న రాజు భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం రాజు మృతదేహం చెల్లెలి ఇంటిముందు పడి ఉండడాన్ని చుట్టుపక్కల వారు చూసి రాజు అని గుర్తించారు. రాజు చనిపోయిన విషయాన్ని అతని భార్య సంతోష్‌కి ఎలాన్ చేయగా ఫోన్ ఎత్తకపోవడంతో రాజు బంధువులు సాయినగర్‌లో ఉంటున్న ఇంటికి వెళ్లి చూడగా ఇంటికి తాళం వేసి ఉన్నది. వెంటనే ఈ విషయాన్ని రాజు చెల్లెలు మంజులకు సమాచారం అందించారు. దీంతో మంజుల తాళం పగుల పొట్టి చూడండి అని చెప్పడంతో రాజు బంధువులు తాళం పగలగొట్టి తలుపులు తెరవగా సంతోషి రక్తం మడుగులో శవమై కనిపించింది. దీంతో కుటుంబ సబ్యులు నాగోల్ పోలీసులకు సమాచారం అందించారు. బంధువుల సమాచారం మేరకు సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు సంతోషి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ప్లాట్ల విషయంలో న్యాయం చేయకపోతే రాజేంద్రనగర్

నియోజకవర్గం నుంచి వెయ్యి మందితో ఎన్నికల్లో పోటి

శంకర్ హిల్స్ ప్లాట్ కొనుగోలుదారుల సంఘం బాధితులు

సైఫాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: తమ పాట్ల విషయంలో ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి 1000 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తారని శంకర్ హిల్స్ ప్లాట్ కొనుగోలుదారుల సంక్షేమ సంఘం హెచ్చరించింది. రాష్ట్ర మంత్రులు కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డి పేర్లు చెపుతూ భూ కబ్జాదారులైన జైహింద్‌రెడ్డి, ఎల్.వి.సుబ్బారెడ్డి, మెగా కృష్ణారెడ్డిలకు చెందిన వందలాది మంది గుండాలు తమ ప్లాట్స్ లోకి తమను వెళ్ళనీయకుండా వారే అక్రమంగా చొరబడి తమపై దాడి చేస్తున్నారని సంఘం ఆరోపించింది. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షురాలు సువర్ణరెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, సభ్యులు, రవికుమార్, గోపాల్‌రెడ్డి, లక్ష్మి తదితరులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, వట్టినాగులపల్లి గ్రామంలో 460 ఎకరాల భూమిని గత 40 ఏళ్ళ క్రితం 8 ఉమ్మడి కుటుంబాల యజమానుల నుంచి కొనుగోలు చేసి శంకర్‌హిల్స్ ప్లాట్ కోనుగోలు దారుల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆ భూమిని ఒక్కొక్కరికి 500 గజాల చోప్పున 3,328 ప్లాట్స్‌గా చేసి పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై త్వరలోనే రాష్ట్రపతి, జాతీయ ఎన్నికల కమిషన్, రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

యాకుత్‌పుర, అక్టోబరు 17 ప్రభాతవార్త : పాతబస్తీ డబీర్‌పుర పోలీస్ స్టేసన్ ఆవరణలో రౌడీ షీటర్లు అబ్దుల్ ఖాదర్,అబ్దుల్ సమి,సయ్యద్ క మ్రాన్, మహ్మద్ సల్మాన్,మహ్మద్ సైఫ్‌లకు బుధవారం ఇన్‌స్పెక్టర్ జి.కోటీశ్వరరావు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐ కోటీశ్వరరావు మాట్లాడుతూ రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో మెలగాలని,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డబీర్‌పుర పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

కారు దిగి చెయ్యందించిన హైటెక్‌సిటీ కార్పొరేటర్లు

కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, పూజితా జగదీశ్వర్‌గౌడ్

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు పూజితా, జగదీశ్వర్‌గౌడ్‌లు

గచ్చిబౌలి, అక్టోబరు 17 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ కార్పొరేటర్లు కారు దిగి కాంగ్రెస్ పార్టీకి చెయ్యందించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ వి.జగదీశ్వర్‌గౌడ్, హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితా జగదీశ్వర్‌గౌడ్‌లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, రేవంత్‌రెడ్డి వీరిని కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతకొంత కాలంగా జగదీశ్వర్‌గౌడ్ పార్టీ మారుతారనే ప్రచారం జోరుగా సాగగా, కాంగ్రెస్ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి అభ్యర్థిగా అభయం అవ్వడంతో జగదీశ్వర్‌గౌడ్ పార్టీలో చేరారని తెలుస్తుంది. జగదీశ్వర్‌గౌడ్ గత మూడు పర్యాయాలు కార్పొరేటర్‌గా సేవలు అందించగా, పూజిత రెండు సార్లు కార్పొరేటర్‌గా గెలుపొందారు. మాజీ పిసిసి అధ్యక్షుడు దివంగత మల్లిఖార్జున్ గౌడ్ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన జగదీశ్వర్‌గౌడ్ మొదట కాంగ్రెస్ పార్టీ నుంచి హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధించారు. అనంతరం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో నాటి టిఆర్ఎస్ పార్టీలో చేరిన జగదీశ్వర్‌గౌడ్ మాదాపూర్ డివిజన్ నుంచి రెండుసార్లు వరుసగా కార్పొరేటర్‌గా గెలుపొందారు. అదే సమయంలో తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన హఫీజ్‌పేట్ డివిజన్ నుంచి తన సతీమణి పూజితను బరిలో నిలిపి రెండు పర్యాయాలు గెలిపించుకున్నారు. జగదీశ్వర్‌గౌడ్ పార్టీ మార్పుతో శేరిలింగంపల్లి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కార్పొరేటర్ల పార్టీ మార్పును అడ్డుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ అదిష్టానం ఓ మంత్రి, ఎంపిలతో సంప్రదింపులు జరిపినా ఫలితం లేకపోయింది. మంగళవారం జూబ్లిహిల్స్ పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజల అనంతరం పలువురు ప్రధాన అనుచరులతో కలిసి రేవంత్‌రెడ్డి సమక్షంలో జగదీశ్వర్‌గౌడ్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే: అంజన్‌కుమార్ యాదవ్

ప్రసంగిస్తున్న మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, అక్టోబరు 17ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, రాబోయేది కూడా తమ ప్రభుత్వమేనని ముషీరాబాద్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. పార్లమెంట్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు పెట్టినప్పుడు తాను పార్లమెంట్‌లో ఉన్నానని, కెసిఆర్ మాత్రం ఆ సమయంలో లేరని ఎద్దేవా చేశారు. మంగళవారం గాంధీనగర్ డివిజన్‌లోని వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీచేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజాసేవ చేస్తానని ఈ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించడంకోసమే ఆంజనేయస్వామి ఆశీస్సులు కోరుకున్నానని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కరోనా బారినపడి ఆరోగ్యపరంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎ అండ్ బి బ్లాక్ అధ్యక్షుడు వీడీ.కృష్ణ, అంజియాదవ్, మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, డిహెచ్.ఉమేశ్, శీలం సత్యనారాయణ, గుర్రం శంకర్, సురేశ్‌యాదవ్, గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు నియామకానికి వ్యతిరేకంగా కెసిఆర్‌పై కామారెడ్డిలో పోటి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.కె.ప్రసన్న

సైఫాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి తోత్తుగా వ్యవహరిస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ అదనపు కమిషనర్‌గా ప్రభుత్వం నియమించినందుకు నిరసనగా తాను సిఎం కెసిఆర్‌పై కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తానని జాతీయ వెనుకబడిన తరగతుల మహిళా సంఘం అధ్యక్షురాలు ఎస్.కె.ప్రసన్న హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నంగారా భేరీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న గడల శ్రీనివాసరావు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులతో సానుకూలంగా ఓటు వేయించాలనే ఉద్దేశంతోనే కెసిఆర్ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. గతంలో శ్రీనివాసరావు 20 కోట్ల 40 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని విజిలెన్స్ నివేదిక ఇచ్చినప్పటికి నాటి వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, నేటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జివొ నెంబర్ 90ని విడుదల చేసి రక్షించడం, ఎన్‌హెచ్‌ఎం బాధ్యతలు అప్పగించడం వెనుక అవినీతి దాగి ఉందా ?, లేక ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడమా? అని ఆమె ప్రశ్నించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జి.రాజేష్‌నాయక్, రమణుల లక్ష్మయ్య, వట్టం ఉపేందర్, బుచ్చయ్య, అనురాధగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి రూపంలో కొలువైన

దిల్‌సుఖ్‌నగర్ దుర్గాదేవి

అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మొదలైతే చాలు దిల్‌సుఖ్‌నగర్ దుర్గాదేవి అమ్మవారి ఆలయం భక్తులతో పోటెత్తుంది. మాములు రోజుల్లోనే నిత్యం రెండుమూడు వేలమంది భక్తులు సందర్శించే అమ్మవారి ఆలయం నవరాత్రులు మొదలైనప్పటి నుంచి ముగిసే వరకు నిత్యం వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. గుడి ప్రాంగణం చిన్నదైనప్పటికి భక్తులు రద్దీమాత్రం పొటెత్తుంది. ఆలయ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికి ప్రదక్షిణలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. నవరాత్రుల దినాల్లో మంగళవారం, శుక్రవారం భక్తులు రద్దీ భాగా ఉంటుంది. నిత్యపూజలతో దిల్‌సుఖ్‌నగర్ అమ్మవారి ఆలయంలో భక్తులు ఆధ్మాత్మిక ఆనందంలో మునిగిపోతారు.

అంబర్ పేట మహా గౌరి దేవిగా మహాంకాళి అమ్మవారు

ఉరేసుకొని ఎన్ఆర్ఐ ఆత్మహత్య

గచ్చిబౌలి, అక్టోబరు 17 ప్రభాతవార్త : ఆస్ట్రేలియా నుంచి వచ్చి నగరంలో నివాసం ఉంటున్న ఓ ఎన్ఆర్ఐ తాను ఉంటున్న మైహోం భుజా అపార్టుమెంటులో గల నివాసం లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మైహోం భుజాలో ఒంటరిగా ఉంటున్న వ్యక్తి ఆత్మహత్యకు అర్థిక ఇబ్బందులే కారణమని భావిస్తున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబం ధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని బయోడైవర్సిటీ వెనుక వైపు ఉన్న మైహోం భుజా గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంటులో బి బ్లాక్ 1401 ప్లాట్‌లో జక్కిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి(43) ఒంటరిగా నివాసం ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరుకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి 20 ఏళ్ల క్రితం ఆస్ట్రేలియాకు వెళ్లి, గత నాలుగు నెలల క్రితమే నగరానికి తిరిగి వచ్చాడు. నగరానికి తిరిగి వచ్చిన తరువాత మైహోం భుజాలో ప్లాటు అద్దెకు తీసుకొని ఒంటరిగా ఉంటున్నాడు. విష్ణువర్ధన్‌రెడ్డి భార్య గతంలోనే విడాకులు ఇవ్వడంతో కొన్ని రోజులుగా ఒంటరిగానే ఉంటున్నాడు. కాగా మంగళవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటికి వచ్చిన వ్యక్తి ప్లాట్ ప్రధాన ద్వారం తెరిచి ఉండడాన్ని గమనించాడు. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగా, బెడ్‌రూమ్‌లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్ షీట్‌తో ఉరివేసుకొని విష్ణువర్ధన్‌రెడ్డి ఆత్మహత్య చేసుకొని కనిపించాడు. దీంతో సదరు వ్యక్తి వెంటనే మైహోం సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించగా, వారు ఇచ్చిన సమాచారంతో రాయదుర్గం పోలీసులు సంఘ టనా స్థలికి చేరుకున్నారు. ఈ మేరకు విష్ణువర్ధన్‌రెడ్డి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. విష్ణువర్ధన్‌రెడ్డి తల్లిదండ్రులు గుం టూరులో ఉంటుండగా, పోలీసులు వారికి సమాచారం అందించారు. విష్ణు వర్ధన్‌రెడ్డి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, తల్లిదండ్రులు నగ రానికి వస్తే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. గతంలో ఆస్ట్రేలియాలో ఉన్న సమయంలో విష్ణువర్ధన్‌రెడ్డి పలు వ్యాపారాలు చేయగా, అందులో అప్పులు వచ్చాయని, అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతోనే ఆత్మహత్య చేసుకొని ఉంటాడని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్లాట్స్ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రేమ్‌సాగర్‌రావుపై చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త:గత కొన్ని సంవత్సరాల క్రితం తాము కోనుగోలు చేసిన ఇళ్ళ ప్లాట్లను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ నాయకుడు, మంచిర్యాల నుంచి పోటి చేస్తున్న కె.ప్రేమ్‌సాగర్‌రావుపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఉద్యోగ్, దళిత్ బహుజన్ ప్లాట్ ఓనర్స్ సొసైటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తమకు న్యాయం జరగని పక్షంలో మూకుమ్మడిగా తమ ప్లాట్లలోనే ఆత్మహత్యలకు పాల్పడతామని సొసైటి ప్రతినిధులు మంగళవారం హెచ్చరించారు.

శేరిలింగంపల్లిలో కారుకు ఎదురుదెబ్బ

ఇద్దరు కార్పొరేటర్ల చేరికతో మారిన పరిస్థితులు

హేమాహేమీలు ఓడినా.. మాదాపూర్,హఫీజ్‌పేట్ డివిజన్లలో తనదైనశైలిలో ప్రజాసేవ చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్ దంపతులు రెండు, మూడుసార్లు వరుసగా కార్పొరేటర్లుగా గెలుస్తూ వస్తున్నారు. ఓటమిఎరుగని నేతలుగా ఇరువురు దంపతులు రాజకీయంగా దూసుకుపోతున్నారు. గతంలోనూ హేమాహేమీలు ఆయా పార్టీల నుంచి వారిపై పోటీ చేసినప్పటికి ప్రత్యర్థులు ఘోరంగా పరాజయం పాలయ్యారు. ఈ క్రమంలోనే జగదీశ్వర్‌గౌడ్ మూడుపర్యాయాలు, వారి సతీమణి రెండు పర్యాయాలు వరుసగా కార్పొరేటర్లుగా గెలుస్తూ తమ సత్తా చాటుకుంటున్నారు.దీంతో కేవలం రెండు డివిజన్లలోనే కాకుండా నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలోనూ వారి బలాన్ని పెంచుకుంటూ పట్టు సాధించారు. ఇతర నేతలకంటే భిన్నమైన రీతిలో ప్రజలకు సేవలందించే జగశ్వర్‌గౌడ్ దంపతులకు పార్టీ ఇమేజ్ కంటే,వ్యక్తిగత ఇమేజ్ ఎక్కువగానే ఉంది.

శేరిలింగంపల్లి, అక్టోబర్17 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజక వర్గంలో కారుకు భారీషాక్ తగిలింది. జీహెచ్ ఎంసీ కార్పొరేటర్‌గా మూడు పర్యాయాలు గెలిచి నియోజక వర్గంలో తనకంటూ ప్రత్యేకత చాటుకుంటున్న జీహెచ్‌ఎంసీ ఫ్లోర్‌లీడర్, మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్, వారి సతిమణి హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మంగళవారం జూబ్లిహిల్స్ పెద్దమ్మ సాక్షిగా శేరిలింగంపల్లి నియోజక వర్గం నుంచి పెద్దఎత్తున తన అనుచరవర్గంతో కలిసి అమ్మవారిని దర్శించుకుని అక్కడి నుంచి నేరుగా గాంధీభవన్‌కు వెళ్లారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, పూజిత దంపతులకు కండువాకప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. పిజేఆర్ శిష్యునిగా రాజకీయ అరంగేట్రం చేసిన జగదీశ్వర్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నుంచి మళ్లీ తన సొంత గూటికి చేరుకున్నట్ల య్యింది. దీంతో శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీకి నూతనోత్తేజం వచ్చిం ది. కాంగ్రెస్

భూలక్ష్మి ఆలయం వద్ద కిక్కిరిసిన భక్తులు, 1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లిలో దేవి నవరాత్రి ఉత్సవం సందర్భంగా పూజలు నిర్వహించిన వైష్ణవిమాత యూత్ అసోసియేషన్ నిర్వాహకుడు విక్కిగుప్తా, ఇతర సభ్యులు, మాతా జాగరణ్‌కు బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను ఆహ్వానిస్తున్న దృశ్యం

నగరమంతా శరన్నవరాత్రుల ఉత్సవాలు

అమ్మవారికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

శ్రీమహాంకాళి అమ్మవారికి పూజలు చేసిన కాలేరు

హైదరాబాద్.. దసరా శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేట ర్ పద్మావతి వెంకట్‌రెడ్డి మంగళవారం అంబర్‌పేటలోని ప్రఖ్యాత మహాంకాళీ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాగౌరిదేవి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న కాలేరు

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి నిర్వహిస్తున్న దేవిశరన్నరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం 3వ రోజు శ్రీమహాగౌరిదేవి అవతారంగా మహాంకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయంలో ఉదయం అమ్మ వారికి అభిషేకం, అలంకరణ, దుర్గా హోమాలు జరిగాయి. అలాగే లక్ష కుంకుమార్చన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. అనంతరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంక టేష్ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరే టర్లు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, పద్మావతి డిపిరెడ్డి, నారాయణ స్వామి, డిపి రెడ్డి పాల్గొన్నారు. వీరిని సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్ ఘనంగా సత్కరించారు. అలాగే వైస్-ఛైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, పి.గిరిధర్‌గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి : జంపనప్రతాప్ కంటోన్మెంట్.. భక్తి శ్రద్ధలతో దసరా శరన్నవరాత్రి ఉత్స వాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శరన్నవరాత్రి వేడుకల్లో బాగంగా బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అజిత్ కళ్యాణ్,ప్రేమ్ మురాజ్, రామారావు, జహింగీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బేగంబజార్.. దేవిశరన్నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలు ఏ వీధి చూసినా ఏవాడ చూసిన అమ్మవారి పాటలు,పూజల కళకళాలాడుతు న్నాయి. పరిసర ప్రాంతాలు అధ్మాత్మిక ప్రభావం కనిపిస్తున్నాయి. నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ పరిధిలోని లక్ష్మిదేవి పెద్దమ్మ టెంపులు సభ్యులు నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ అగర్వాల్,సభ్యులు విమల్‌చంద్, సురేష్‌కుమార్, సుశీల్‌కుమార్, సాయినాథ్, అర్జున్‌సింగ్, రాజ్‌కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అఫ్జల్‌గంజ్..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాలలో నిర్వాహకులు ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్ధల తో పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో మాతా జాగరణలు, భజనలతో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు గాను ప్రణాళికలు చేస్తున్నారు. బేగంబజార్, గౌలిగూడ, గోషామహల్, చాక్నవాడి ప్రాంతాలలో దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పురానాపూల్ స్వామివివేకానందనగర్ కనకదుర్గ దేవాలయంలో ఉదయం, రాత్రి వేళ్లలో ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ అమ్మవారికి కుంకుమార్చన పూజలను చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణి చేస్తున్నారు. దసర శరన్న నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలమధ్య జరుగుతున్నాయి. ముస్లీం జంగ్ పూల్ వద్ద ఉన్న చారిత్రాత్మకమైన భూలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించేందుకుగాను నగరంలోని పలు ప్రాంతాలలో నుంచి తెల్లవారు జామునుంచే భక్తులు తరలివచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి పూజలు చేస్తున్నారు.

ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలను ఉప కులాలకు కేటాయించాలి

ఎస్సీ57 ఉపకులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి

హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ,రిజర్వుడ్ స్థానాల్లో దతిళ ఉపకులాలకు నాయకులకు సీట్లు కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేష్ మోచి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రేస్, బిజెపి, టిజెఎస్ ,ఎంఐఎం పార్టీ నాయకులను ఉపకులాల ముఖ్యనాయకులతో కలిసి ఎస్సీ ఉపకులాల ప్రధాన సమస్యలను తమ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించాలన్నారు. 75ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందక దళిత ఉపకులాలకు అన్యాయానికి గురవుతున్నారని ఈసారైనా అన్ని పార్టీలు రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానాల్లో ఆరు స్థానాల్లో దళిత ఉపకులాలకు కేటాయించాలని అన్నారు. ప్రధానంగా ఉపకులాలకు 2వేలకోట్లతో ప్రత్యేక

సమావేశంలో మాట్లాడుతున్న బైరివెంటేశం మోచి తదితరులు

ఫైనాన్స్ కార్పొరేషన్, కులధ్రువీకరణ పత్రాలు ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్‌ల ద్వారా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు మటపతి నాగయ్య స్వామి బేడ జంగం, ఎత్తపు కేశవులు బ్యాగరి, నాగిళ్ల కృష్ణయ్య, మాస్టిన్ ,రంగన్న మదారి కురువ, చంద్రగిరి సత్యనారాయణ,సిరిపాటి వేణు, రవీందర్ గోసంగి, తదితరులు పాల్గొన్నారు.

చెరువులోకి దూకి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త : గుర్తు తెలియని ఓవ్యక్తి చెరువులోకీ దూకి ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. ఈ నెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుర్తు తెలియని ముప్పై సంవత్సరాలు వయస్సు గల గుర్తు తెలియని ఓ వ్యక్తి ఎర్రకుంట చెరువులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎన్‌డిఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కలిసి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని చెరువు నుంచి బయటకు తీశారు. మృత దేహాన్ని ఉస్మానియా మార్చురీలో భద్ర పరిచామని సిఐ మధు తెలియజేశారు. కాగా మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ 9490617267 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే వివేకానంద్‌కు అభినందనల వెల్లువ

నిజాంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసన సభ్యులు కెపి వివేకానంద్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం ఎమ్మెల్యే వివేకానంద్‌కి బీ ఫామ్ వచ్చిన శుభసందర్భంగా పలువరు పార్టీ శ్రేణు లు, అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలి యజేశారు. ఈ సందర్భం గా 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఎమ్మెల్యే వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మేనిఫెస్టో కరపత్రం ఆవిష్కరణ

సికింద్రాబాద్, అక్టోబర్ 17 ప్రభా తవార్త: సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో పాటు సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో తమ హయంలో చేపట్టిన ప్రాజెక్టులు, సంక్షేమ పతకాలతో రూపొందించిన కరపత్రాన్ని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాన్ని పంపిణీ చేశారు. కార్పొరేటర్‌లు సామలహేమ, ప్రసన్నలక్ష్మీ, కందిశైలజ, నేతలు కిషోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్ పాల్గొన్నారు.

ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు గురువయ్య

టిప్పర్ ఢీకొని కార్మికుడు మృతి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. జల్‌పల్లి,సబితా ఇంద్రారెడ్డి కాలనీకి చెందిన గురువయ్య (52) ఐటిసి సిగరెట్ కంపెనీలో సిగరెట్లు తీసుకుని షాపులకు వేస్తుంటాడు. కాగా మంగళవారం ఉదయం 11.15 గంటల సమయంలో గురువయ్య కంపెనీ నుంచి సిగరెట్లు తీసుకుని ఎక్స్ ఎల్‌పై వెళుతున్నాడు. దుర్గానగర్ సిగ్నల్, చరణ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గర సిగ్నల్ పడటంతో గురువయ్య తాను నడుపుతున్న ఎక్స్ ఎల్ వాహనాన్ని ఆపాడు. అదే సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన టిప్పర్ (ఎపి29వి3873) గురువయ్య ఎక్స్ ఎల్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో గరువయ్య ముఖానికి, కడుపుకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ శివరాంరెడ్డిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గురువయ్య కుమారుడైన భరత్ మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సికింద్రాబాద్‌లో ఘన విజయం సాధిస్తాం

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

ఇంటింటికి వెళ్ళి ప్రజలను ఓట్లు వేయాల్సిందిగా కోరుతున్న పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లో ప్రజారంజకమైన పరిపాలన అందించిన తాము రాజకీయాలకు అతీతంగా3 సంక్షేమ పథకాలను అమలు జరిపామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యాక్రమలో భాగంగా మంగళవారం బౌద్ధనగర్ డివిజన్‌లోని అంబర్‌నగర్, అశోక్‌నగర్, సంజీవపురం తదితర ప్రాంతాలలో పెద్దసంఖ్యలో తరలివచ్చిన కార్యాకర్తలు, నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయాలని అభ్యర్థించారు. పద్మారావు గౌడ్ పాదయాత్ర సందర్భంగా స్థానికులు సానుకూలంగా స్పందించి తమ మద్దతును ప్రకటించారు. ఎన్నికల్లో పద్మారావు గౌడ్‌ను గెలిపించుకుంటామని, కెసీఆర్ హాట్రిక్ సీఎం కావాడం ఖాయమని వివిధ బస్తీల ప్రజలు పెర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ చేయని వాగ్దానాలను కూడా నెరవేర్చామని, ఎన్నికల్లో హామీ ఇచ్చి మరిచిపోయే రోజుల్లో తాము ఏ హామీ ఇవ్వకుండా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామలహేమ, ప్రసన్నలక్ష్మీ, కందిశైలజ, నేతలు కిషోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో పదిస్థానాల్లో సోషలిస్టు పార్టీ పోటీ

సైఫాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: నిరుపేద, సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త రాజకీయ సంస్కృతిని నెలకోల్పేందుకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని రాష్ట్ర నూతన వ్యవస్థాపక అధ్యక్షుడు బోద్రామోని పురుషోత్తం చెప్పారు. ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు అందించడమే తమ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటి ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. లోక్‌నాయక్ జయప్రకాష్‌నారాయణ్ వంటి గోప్ప సోషలిస్టు నాయకులు 1934లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాను స్థాపించారని, ఇప్పటికి కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపుతో జాతీయ రాజకీయ పార్టీగా కొనసాగుతున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఈ పార్టీకి ఇప్పటి వరకు రాష్ట్ర కమిటీ ఏర్పడలేదని, సోషలిస్టు భావాలు కలిగిన సమూహాలు అన్ని కలిసి నేడు రాష్ట్రంలో కొత్తగా కమిటిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సభకు ఈ.రాజేష్ అధ్యక్షత వహించగా, సభలో ఆర్.ఝాన్సీ, సుజాత, ఎస్.కె.అడమ్, కె.నర్సింహా, మారం రామస్వామి, వెంకట్‌స్వామి, సురేష్‌పటేల్, సంధ్య, రాణి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా : మంత్రి తలసాని

మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన రాంగోపాల్ పేట్ డివిజన్ యువకులు

అడ్డగుట్ట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాంగోపాల్ పేట్ డివిజన్ వెంగల్ రావ్ నగర్‌కు చెందిన పలువురు బిజెపి యువకులు మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో మంత్రి తలసాని సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు అత్తేల్లి శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొనగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సాయినాథ్ రవికుమార్,సాయి, దీపక్, సందీప్, సన్నీ, ఉదయ్, అఖీల్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి, అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తి నేడు బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో 119 స్థానాలలో తెలుగుదేశం పార్టీ పోటీలో ఉంటుందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం ఈమేరకు నిర్ణయం తీసుకోవటం హర్షనీయమని అన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ కలసి కట్టుగా పనిచేసి, అధికారపార్టీకి, ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి పాల్గొన్నారు.

మంగళగౌరిగా కట్ట మైసమ్మ

ధర్నాచౌక్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ అమ్మవారు మంగళవారం మంగళగౌరిగా దర్శనమిచ్చారు. దేవాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మూడవరోజు అమ్మవారిని మంగళగౌరిగా అలం కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

అంతర్జాతీయ జానపద కళారత్న పురస్కార ప్రదానం

రవీంద్రభారతి, అక్టోబరు 17 ప్రభాతవార్త : తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాళ్లకు గజ్జలుకట్టి గోసిగొంగడి వేసుకొని ఊరూరా తిరుగుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తన సొంత పాటల ద్వారా ప్రజలకు సులువుగా అర్థమయ్యేరీతిలో ఆడిపాడి చైతన్యపరిచి రాష్ట్ర సాధనలో తనవంతూ ప్రత్యేకతను చాటుకొని, రాష్ట్రమేర్పడిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడుగా, అంతకుముందు కొంతకాలం రవీంద్రభారతి ప్రజాసంబంధాల అధికారిగా సేవలందించి అందరి మన్ననలను పొందిన ప్రముఖ కళాకారుడు భస్మోజు విద్యానందాచారికి అమెరికా దేశంలోని క్యాన్సస్ సిటీ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ కెసిటిసిఎ క్యాన్సస్‌లోని సిటీ హిందూ టెంపుల్ అండ్ కల్చరల్ సెంటర్ వద్ద కన్నులపండువగా అంగరంగ వైభవంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేదికపై బతుకమ్మ పాట, ఆటలకు పాలమూరు రేమద్దుల మట్టి బిడ్డ విద్యానందాచారికి అవకాశమివ్వడమే కాకుండా ఆయన జానపద కళాసేవకు గుర్తింపు, మరింత ప్రోత్సాహకంగా అంతర్జాతీయ జానపద కళారత్న పురస్కారంతో ఘనంగా సత్కరించడం యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం. ఈ కార్యక్రమంలో సెనేటర్ ఉష, సంస్థ వ్యవస్థాకుడు రాజు చీదెళ్ళ, ఛైర్మన్ బిందులత చీదెళ్ల ప్రధాన కార్యదర్శి మహతి, కోశాధికారి సందీప్, కెసిటిసిఎ కార్యవర్గ సభ్యులు తదితర ప్రముఖులు పాల్గొని భస్మోజు విద్యానందాచారికి శుభాభినందనలు తెలిపారు.

బిఆర్ఎస్‌లో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం తథ్యమని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ఎన్‌టిఆర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో సయ్యద్ జమీర్ వారి బృందం కాంగ్రెస్ నుండి సుమారు 150మంది పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్‌నబి, అంజత్ ఖాన్, అజి సల్మాన్, ఉపేందర్, సుమీర్, సోహెల్, మోసిన్, కాజా, ఇస్మాయిల్, హుస్సేన్ అలీ, రమేష్, రాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్‌బేగ్, పర్శ శ్రీనివాస్, సుంకరి చందు, మహేష్, తెలంగాణ సాయి, జునైద్, లక్ష్మణ్, హమీద్, మౌలానా, మహిళా నాయకురాళ్ళు, పార్వత, షమీమ్, మామ, సుజాత, పార్వతి, ఊర్మిళ, ఎన్‌టిఆర్ నగర్ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌గౌడ్, తాహెర్, వీరేష్, ఉపేందర్, శ్రీనివాస్‌గౌడ్, హాజీ, సల్మాన్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటోలకు ఇవ్వాలి : కమిషనర్

బండ్లగూడ కార్పొరేషన్‌లో తడి,పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని డబ్బాలు పంపిణీ చేస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, అక్టోబర్ 17 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని ప్రజలంతా తమ ఇళ్లలోనే తడి,పొడి చెత్తలను వేరు చేసి ఆటోలలో వేయాలని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 6,7,8 డివిజన్ల పరిధుల్లో శానిటేషన్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ నరేష్‌తో కలిసి కమీషనర్ పర్యటించారు. పలువురికి తడి,పొడి చెత్తలను వేరు చేసేందుకు గాను డబ్బాలను ఉచితంగానే అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు, చెత్త నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నీరు, చెత్త ఎక్కడ నిలువ ఉంటే అక్కడ దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులైన డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి వాటిని వ్యాపింపచేస్తాయని హెచ్చరించారు. పరిశుభ్రతను పాటిస్తే 80.శాతం వరకు అంటు రోగాలు దూరం అవుతాయన్నారు. ఇళ్లలోనే చెత్తను వేరు చేసి ఆటోల్లో వేయాలని, రోడ్లపై వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఒయూ ప్రొఫెసర్ పి.బి కవికిషోర్‌కు అరుదైన గౌరవం

తార్నాక, అక్టోబర్ 17 ప్రభాతవార్త: అమెరిక కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించిన ప్రపంచ ప్రముఖ శాస్త్రవేత్తల జాబితాలో ఒ.యూ ప్రొ.పి.బి.కవికిషోర్‌కు దక్కింది. సైటేషన్ కౌంట్,హెచ్ ఇడెక్స్, ఐటెన్ ఇండిక్స్ సహా 44 పరిశోధనా అంశాల ఆధారంగా ప్రపంచంలోని శాస్త్రవేత్తలలో టాప్ 2శాతం జాబితాను స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం రూపొందించిన జాబితా విడుధల చేసింది. ఒ.యూ జెనెటిక్స్ విభాగంలో అనుబంధ ఆచార్యుడిగా పనిచేస్తున్న ప్రొ.కవికిషోర్ ఈ జాబితాలో ఉన్నారు. జెనెటిక్స్ రంగంలో పరిశోధనలకు గాను ప్రొ.కవికిషోర్ ఒ.యూకు గర్వకారణమని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ దండెబోయిన రవీందర్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. రవికిషోర్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కాగా ప్రొ.కవి కిషోర్ గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక విశిష్టతలను దక్కించుకున్నారు. ఒ.యూ నుంచి సుమారు 300లకు పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు.

తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ అన్ని స్థానాల్లో పోటి

40 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

సైఫాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా అన్ని స్థానాల్లో పోటిచేస్తుందని ఫ్రంట్ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 40 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ సందర్భంగా ఫ్రంట్ ఛైర్మన్ అజయ్‌కుమార్, వైస్-ఛైర్మన్, నాయకులు వలిగి ప్రభాకర్ ఎరుకల, అంసోల్ లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టి, సబ్బండ వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ దొరల చేతిలో బంధిగా మారిందని, కల్వకుంట్ల కుటుంబం తొమ్మిదన్నర సంవత్సరాలు సబ్బండ వర్గాల ప్రజల నుంచి

సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ : కొంతం దీపిక

మారేడ్‌పల్లి పద్మశాలి కళ్యాణ మండపంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని వెస్ట్ మారే డ్‌పల్లి పద్మశాలి కళ్యాణ మండపంలో పద్మాశాలి మహిళా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపిక మాటా ్లడుతూ తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు దసరా, బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విజయారెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుతో కలిసి మంగళ వారం బతుకమ్మ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పోరేటర్ ఖైరతాబాద్ డివిజన్ పి.విజయారెడ్డి పాల్గొన్నారు. గాంధీభవన్‌లో జరిగిన ఈ వేడుకల్లో విజయారెడ్డి మహిళలతో కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోహిన్‌రెడ్డికే ఖైరతాబాద్ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

రాక్రేకు కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి

మాణిక్‌రావు ఠాక్రేను కలిసి పార్టీ నాయకులు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డికే ఇవ్వాలని మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రేను కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని, కార్యకర్తలను కాపాడిన వాళ్లకు టికెట్ ఇస్తే ఎమ్మెల్యేగా గెలిపించుకుని వస్తామని, పదవుల కోసం పార్టీ మారేవాళ్లకు టికెట్ ఇస్తే పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు అన్యాయం అయిపోతారని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మధుకర్ యాదవ్, ఎ,బి బ్లాక్ అధ్యక్షులు బబ్లు, సమీర్ కుర్చ, వివిధ డివిజన్‌ల అధ్యక్షులు కాటూరి రమేష్, గొల్యాల రాజు, నరికెల నరేష్, కమ్మరి వెంకటేష్, బైండ్ల శ్రీనివాస్, మచ్చల విష్ణు, దినేష్ సోను పీట్ల జగదీష్, రాజ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సిడబ్ల్యుసి సభ్యులు కన్నయ్య కుమార్‌ను కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,అక్టోబరు 17 ప్రభాతవార్త : అఖిల భారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు జి.కన్నయ్య కుమార్‌ను పాతబస్తీకి చెందిన టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్ ఆధ్వర్యం లో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జి.కన ్నయ్యలాల్,రాష్ట్ర ఎన్ఎస్ఐ అధ్యక్షులు బి.వెంకటేరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, అక్టోబర్ 17 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని హిమాయత్ సాగర్ ఏఈ పి.శ్రీనివాస్ తెలిపారు. 11.కేవీ పెద్దమంగళారం ఫీడర్ పరిధి, 33/11 కేవీ ఇబ్రహీంభాగ్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న హీరానగర్, సన్‌సిటీ మెయిన్‌రోడ్డు, సివైఆర్ కన్వెన్షన్, భాగ్యనగర్ పాత కాలనీ, కపిల్‌నగర్ ప్రాంతాలలో ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు ఉండదని తెలిపారు. అలాగే 11.కేవీ మిలిట్రీ-2 ఫీడర్ పరిధిలోని సన్‌సిటీ, పిఅండ్‌టి కాలనీ, ఏబీసీడి బ్లాక్స్, స్పెషల్ బ్లాక్, మ్యాపిల్ టైన్, కీర్తి రిచ్‌మండ్ విల్లాస్, హైదర్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2.గంటల నుంచి సాయంత్రం 6.గంటల వరకు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని, ఇందుకు విద్యుత్ వినియోగ దారులంతా మాకు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు.

అన్నపూర్ణాదేవి అలంకారంతో అమ్మవారు

చిక్కడపల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త: శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంతో మంటపం వద్ద భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మబంధు, కల్యానం ద పీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హను మంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథ శర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, నిర్వాహకులు పలుస బాల్‌రాజ్‌గౌడ్, కందూరి కృష్ణ, వందన రాజగోపాల్, వికాస్‌చంద్‌జైన్, వలభ్ జైన్, పి.హరీష్‌గుప్త, అనీల్‌కుమార్, శరత్‌గుప్త, డి.చంద్ర మోమన్, పి.శివ కృష్ణ, పి.చందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

కంటోన్మెంట్‌లో లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలి

కంటోన్మెంట్ బీఆర్ఎస్ నియోజకవర్గం సమావేశంలో మంత్రి తలసాని

బేగంపేట అక్టోబరు 17,ప్రభాతవార్త : చెప్పింది చేసే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మంగళవారం లీప్యాలెస్ లో ఏర్పాటు చేసిన కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా దివంగత ఎమ్మెల్యే సాయన్న చిత్ర పటం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ బీఆర్ ఎస్ మ్యానిపెస్టోను చూసి ప్రతి పక్ష పార్టీల మైండ్ బ్లాక్ అయిపోయిందని అన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్యాస్ సిలెండర్ ధరను రూ 1200 లకు పెంచితే 400లకే ప్రభుత్వం ఇస్తుందని, ముఖ్యమంత్రి మ్యానిఫెస్టో ద్వారా వెల్లడించారని చెప్పారు. అదే విధంగా రేషన్ ద్వారా సన్నబియ్యం ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. గతంలో కంటోన్మెంట్ లో 15రోజులకు ఒక సారి తాగునీరు వచ్చేదని,సాయన్న నాటి బోర్డు సభ్యులు మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకు వచ్చి జీహెచ్ఎంసీ మాదిరిగా నీటి సరఫరా జరిగేలా చేయగలిగారని చెప్పారు.సాయన్న కంటోన్మెంట్ లో చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన కుమార్తె లాస్య నందితకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాన్ని సీఎం కల్పించారని పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బెవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్,ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత,మాజీ కార్పోరేటర్ ఆకుల రూపా,బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వరరెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రహ్మణ జన సంస్థ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం

అఫ్జల్‌గంజ్,అక్టోబర్17ప్రభాతవార్త:సమాజంలో ఏ కులం వారైనా ప్రతిభను కనబర్చితే వారు తప్పకుండా గుర్తింపు పొందుతారని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సూర్యపల్లి సారంగపణి అన్నారు. మంగళవారం హన్‌మాన్ టెకిడిలోని బిసి సాధికారత భవన్‌లో నాయిబ్రహ్మణ జన సంస్థ మూడవ వార్షికోత్స సభ నిర్వహించారు.ఈసందర్భంగా నాయి బ్రహ్మణ జన సంస్థ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ ధన్వంతరి మంగలి కులస్థుల దైవమని తెలిపారు. సమాజంలో పోటి పడుతూ అన్నిరంగాల్లో నాయి బ్రహ్మణులు ఎదగాలని తన ఆశాభావాన్ని తెలిపారు.ప్రముఖ పారిశ్రామికవేత్త ఎల్.రాంబాబు మాట్లాడుతూ పనినే దైవంగా భావిస్తూ కృషి చేస్తే జీవితంలో ఎదగడం ఖాయమన్నారు.ప్రముఖ సినిమా హీరో రామ్‌కి మాట్లాడుతూ ఇప్పటికి మన సమాజంలో కులవివక్ష ఉందన్నారు.ప్రముఖ అడ్వకేట్ లింగం నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు, ఏవి,వచ్చినా మనలాంటి,చిన్న కులాలకు పెద్దగా ఒరిగింది ఏమిలేదన్నారు.మనమంతా ఐక్యంగా ముందుకు సాగితేనే రాజ్యాధికారం చేజిక్కుతుందన్నారు.ప్రొఫెసర్ సావిత్రి మాట్లాడుతూ ఇప్పటికి మన కులస్థులు చాలా మంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.ఏరంగంలో అవకాశాలు లభిస్తే ఆరంగంలో కృషి చేసి ఆర్థికంగా నిలదొక్కుకుని కళల వైపు మొగ్గు చూపులున్నారు. ఈకార్యక్రమంలో నాయిబ్రహ్మణ జన సంస్థ గౌరవ సలహాదారులుడాక్టర్ రాపోలు సుదర్శన్,అధ్యక్షులు శ్రీధర్ మురహరి, ఉపాధ్యక్షులు డాక్టర్ సుశీల్‌కుమార్, సహాయ కార్యదర్శి సదానందం,ఓ.శ్రీనివాస్,వి.ఎఫ్ రాజేష్, దుర్గాప్రసాద్‌నాయి బ్రహ్మణ కులస్థులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు వెల్లి విరియాలి

అఖిలభారత హనుమద్దీక్షాపీఠం పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ

దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులు తీసుకుంటున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త: ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు వెల్లివిరియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిలభారత హనుమద్దీక్షాపీఠం పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ అన్నారు. మంగళవారం రాత్రి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి దుర్గాప్రసాద్ స్వామీజీ ప్రారంభమైన కోటి హనుమద్ పారాయణ మహాయజ్ఞం రథయాత్రకు అఖండ స్వాగతం లభించింది. తిరుమలతిరుపతి దేవస్థానం, హనుమాన్ దీక్షాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామీజీ అనుగ్రహభాషణం విన్నారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న దుర్గాప్రసాద్ స్వామీజీకి ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మసూర్యప్రకాశ్, ఈవో మాచర్ల దేవనాథం పూర్ణకుంభం స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం తీర్థప్రసాదాలను అందించారు. ఇదే సమయంలో ఆలయానికి చేరుకున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. తనకు మరోసారి ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని స్వామీజీని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం వేదపండితులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కె.వెంకటాద్రి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

కుల, మత ప్రాంత బేధాలు లేకుండా కుత్బుల్లాపూర్ అభివృద్ధి

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: కుల, మత ప్రాంత బేధాలు లేకుండా కుత్బుల్లాపూర్ ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు మద్దతు తెలుపుతూ నియోజకవర్గ ప్రజలు ఏకగ్రీవ తీర్మాణాలు చేశారు. మంగళవారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, సీనియర్ సిటీజన్ కమ్యూనిటీ హాల్, భోళా శంకర్ నగర్, ప్రశాంత్ నగర్ ఓల్డ్, ప్రశాంత్ నగర్ న్యూ, మహా నగర్ కాలనీ, హరిజన బస్తీ, గార్డెన్ బస్తీ, వీరాస్వామినగర్, భద్రసాయి నగర్, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్, బీరప్ప నగర్ వాసులు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని తమ కాలనీలకు ఆహ్వానించి తమ కాలనీల అభివృద్ధికి కృషి చేసినందుకు, ఎల్లవేళలా తమకు అండగా ఉండి సహాయ సహకారాలు అందించినందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కుత్బుల్లాపూర్ గ్రామం ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, మురళిగౌడ్, నగేష్, నరహరిగౌడ్, రమందురాసి స్వామి, సత్యనారాయణ, నర్సిములు, శ్రీరాములు, లక్ష్మణ్‌చర్య, వీరారెడ్డి, బిక్షపతి, మల్లేష్, పాండుచారీ, పాండు, సత్తయ్య, పోచయ్య, సత్యనారాయణ, ప్రశాంత్‌నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణరెడ్డి, నాగరాజు, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డు నుంచి బిఆర్ఎస్ సభకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

కంటోన్మెంట్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను బారీ మెజార్టీతో గెలిపించేందుకు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బాలంరాయిలోని లీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి 5వవార్డు వాల్మీకి నగర్ నుంచి బారీ ఊరేగింపుతో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ నేత పెద్దాల నర్సింహ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు వాల్మీకి నగర్ నుంచి ఊరేగింపుగా తరలివెళ్ళారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిరి, సతీష్, సురేందర్, గంగాధర్, యాదగిరి, లింగం, బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

చంద్రప్రకాష్ రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త తనవంతు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కూకట్‌పల్లికి చెందిన చంద్రప్రకాష్ రెడ్డిని మేడ్చల్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులుగా నియమించినందుకుగాను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనను వడ్డేపల్లి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లా డుతూ చంద్రప్రకాష్ రెడ్డి పార్టీకి అందించిన సేవలకు పెద్దలు గుర్తించి ఉపాధ్యక్షునిగా నియమించడం ఆనందంగా ఉందని, ఇలానే ప్రతీ ఒక్కరూ పార్టీకి సేవలు అందిస్తే పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారని అన్నారు. అనంతరం చంద్రప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తనను ఉపాధ్యక్షులుగా నియమించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, విక్కీ పాల్గొన్నారు.

బేడబుడగ జంగాలకు రాజకీయ ప్రాధ్యాత కల్పించాలి

వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ చింతల యాదగిరి

అభివాదం చేస్తున్న చింతల యాదగిరి, అంతయ్య, పాండు, నర్సయ్య

హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త: ఈఎన్నికల్లో అన్నిపార్టీలు బేడ బుడగజంగాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆల్‌ఇండియా బేడ బుడగ జంగం వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ చింతల యాదగిరి కోరారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద వర్గాలైన బుడగ జంగాలకు ఇప్పటివరకు ఏపార్టీ సరైన ప్రాతనిధ్యం కల్పించలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకాన్ని తమకు కేటాయించాలని డిమాండ్ చేశారు. బుడగజంగాల్లో ఎక్కువమంది కళాకారులుగా ఉంటారని వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని యాదగిరి డిమాండ్ చేశారు. తమసమస్యలు ఈసమావేశంలో ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిత్తరి అంతయ్య, ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు, పొలిటికల్ వింగ్ చైర్మన్ నర్సయ్య, కె.ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కారులో ఐదు లక్షల నగదు స్వాధీనం

ధర్నాచౌక్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న ఐదులక్షల నగదును గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల నిబంధనలలో భాగంగా దోమలగూడ పరిధిలోని హిమాయత్‌నగర్ వై జెంక్షన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తూ ఉండగా ఏ.మహేష్ (44) అనే టాక్స్ కన్‌సల్టంట్ అడ్వైజర్ కారులో వెళ్తూ ఉండగా ఆపి తనిఖీ చేశారు. ఈ క్రమంలో కారులో ఒక బ్యాగ్‌లో ఐదు లక్షల నగదు ఉండగా, ఆ నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు ఆ వ్యక్తి చూపలేకపోవటంతో నగదును సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమావేశం

చార్మినార్, అక్టోబరు 17 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ సద్భావనా యా త్ర స్మారక సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి సమావేశాన్ని నిర్వహించనున్నామని సమితి చైర్మన్ జి.నిరంజన్ తెలిపారు.1990,అక్టోబరు నెల 19 తేదీన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ చార్మినార్ వద్ద పార్టీ పతాకాన్ని ఎగురు వేసి సద్భావనా యాత్రను ప్రారంభించారని ఆయన తెలియజేశారు.చార్మినార్ వద్ద గురువారం జరగనున్న కార్యక్రమంలో ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు,మాజీ మంత్రి జి.సంజీవ్‌రెడ్డికి సద్భావనా అవార్డుతో సత్కరించనున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి మన్సూర్ అలీ ఖాన్,ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యురాలు దీపాదాస్ మున్షీ,మాజీ మంత్రి కె.జానారెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు,ఎం.అంజన్ కుమార్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డిలు పాల్గొంటున్నారని నిరంజన్ తెలియజేశారు.

ఇందిరానగర్ అభివృద్ధి కోసం కృషి చేశాను : సాయిజన్ శేఖర్

మహిళతో మాట్లాడుతున్న సాయిజన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: నాచారం ఇందిరా నగర్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని అభివృద్ధి చూసి అభ్యర్థి బిఎల్ ఆర్‌ను గెలిపించాలని సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్‌లోని ఇందిరాగన్‌లో ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించి బీఆర్ఎస్ గెలుపుకు మద్దతు తెలుపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ అభివృద్ధిపై రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం

మల్లాపూర్‌లో ప్రచారంలో బీఆర్ఎస్ బ్రోచర్‌ను స్థానికులకు ఇస్తున్న కార్పోరేటర్ పన్నాల

నాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆయా ప్రాంతాల్లో మల్లాపూర్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ బ్రోచ ర్లను పంపిణీ చేసి ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమంపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ బీఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి

శ్రీ కృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న భగవాన్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి కాలనీలో శ్రీకృష్ణ దేవరాయ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ కృష్ణదేవరాయ విగ్రహానికి ప్రముఖ వ్యాపారేవత్త భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత పిఎస్ఆర్‌కె భగవాన్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయ చరిత్రను విడమర్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లచ్చిబాబు, దుర్గా ప్రసాద్, వెంకట్రావు నాయుడు, రాంబాబు, విష్ణుమూర్తి, సుధాకర్ నాయుడు, ఆదినారాయణమూర్తి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, దొరబాబు, మల్లేశ్వరరావు నాయుడు పాల్గొన్నారు.

నాణ్యమైన కంటి వైద్యంను అందించేందుకు కృషి : కాసు ప్రసాద్‌రెడ్డి

నార్సింగి, అక్టోబర్ 17 ప్రభాతవార్త : దక్షిణ భారతదేశ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్యంను తక్కువ ధరలకే అందించాలన్న సంకల్పంతో మ్యాక్సివిజన్ కంటి ఆసుపత్రులను ప్రారంభిస్తున్నామని ఫౌండర్ డాక్టర్ కాసు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మణికొండలో నూతన ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం నామమాత్రపు ఫీజులతో కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు చేసేందుకు ప్రణాలికలు రూపొందించుకొని ముందుకెళ్తున్నామన్నారు. రూ.8.కోట్లు వెచ్చించి సోమాజిగూడలో సూపర్ స్పెషాలిటి హబ్ సెంటర్‌లో టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేశామన్నారు. ఈహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ రోగుల సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఓ ప్రత్యేక కేంద్రంను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆసియాలో అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ పెట్టుబడిదా రులలో ఒకటైన క్వాడియా క్యాపిటల్ నుంచి మాక్సివిజన్ రూ.1400.కోట్ల పెట్టుబడిని పొందిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్టనర్ డాక్టర్ శరత్‌బాబు, సిఇఓ విఎస్.సుధీర్ పాల్గొన్నారు.

CAUTION NOTICE

It is hereby informed to the general public that my Clients i.e., **1) R. SHOBHA RANI D/o LATE. NOMULA SATYANARAYANA, W/o Late. R. DATTATREYA,** Aged about 63 years, Occ: Household, R/o H.No: 11-1-965/3, Near Jet Cafe, Old Mallepally, Hyderabad-500001. **2) THUNIKI SOWBAGHYA D/o LATE. NOMULA SATYANARAYANA, W/o THUNIKI NARSING RAO,** Aged about 62 years, Occ: Household, R/o H.No: 5-139/A/1, Mallikarjuna Colony, Road No.3, Old Bowenpally, Tirumalagiri, Hyderabad-Pin 500011. **3) UMA RANI KEERTHI, D/O LATE. NOMULA SATYANARAYANA, W/o. KEERTHI SRINIVAS RAO,** Aged about 54 years, Occ: Household, R/o Flat No.402, 4th Floor, Eternal Shobhanadri, Ashok nagar, Hyderabad-Pin 500020, has instituted a suit bearing O.S. No. 445 of 2023 on the file of the Hon'ble XVIIth Additional Senior Civil Judge, CITY CIVIL COURT, at HYDERABAD, for Partition and Separate Possession in respect of residential house properties i.e. All the an house property bearing No.13-1-90/2 admeasuring to an extent of 233 Sq.Yards situated at Aziz Bagh, adjacent to Chisti Chaman, Seetharam Bagh, Hyderabad and is bounded by **North:** NEIGHBOU

ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉంది : మంత్రి సబితారెడ్డి

గిరిజన మహిళలతో మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడలేని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో పార్టీకి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మంగళవారం గ్రీన్‌హిల్స్‌కాలనీ పార్టీ కార్యాలయం ఆవరణలో జరిగింది. బతుకమ్మలు ఎత్తుకొని పూలుచల్లుతూ మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలంబలగం ప్రతిపక్షాలకు అంతుపట్టడం లేదని ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టోతో ఆయా పార్టీలు అయోమయానికి గురవుతున్నాయన్నారు. గులాబీ జెండా ముందు ఎవరు నిలబడలేరని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతిఇంటికి తీసుకువెళ్లాలని సూచించారు. మతకల్లోలాలు లేకుండా హైదరాబాద్ నగరం శాంతిభద్రతలతో ఉందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడంతో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలసలు వస్తున్నారని తెలిపారు. కులమతాల మధ్య చిచ్చు పెడుతూ బిజెపి విడదీసి పాలించే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు అర్హులైన లబ్ధిదారులకు పార్టీలకు అతీతంగా డబల్‌బెడ్ రూమ్లో ఇచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని కేంద్రమంత్రి రాజ్నాథ్‌సింగ్ కళ్ళు ఉండి కూడా చూడకపోవడం దురదృష్టకరమన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లో డబల్ ఇంజన్ సర్కార్ ఇవ్వలేని పెన్షన్ ఒక్క తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఇస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని బిజెపికి హితువు పలికారు. ప్రధానమంత్రి మోడీ దేశంలో తనకు కేసీఆర్‌పోటీ అని భయపడుతున్నారని అన్నారు. డివిజన్లో పార్టీ సంక్షేమ పథకాల గురించి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మీనానగేష్, యుగంధర్‌శర్మ, దుబ్బాక శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, పుష్పలతరెడ్డి, మాధవి పాల్గొన్నారు.

చిలుకానగర్ శివపార్వతి ఆలయంలో పరమేశ్వర్‌రెడ్డి పూజలు

పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ బ్యాంక్‌కాలనీలోని శివపార్వతి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయం అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ఆలయంలో ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత రఘుపతిరెడ్డి, ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌ల వల్ల వైద్య నైపుణ్యాలు మెరుగవుతాయి: డాక్టర్ శివానందరెడ్డి

కేర్ హాస్పిటల్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొన్న వైద్యులు

మలక్‌పేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: మెదడుకు సంబంధించిన రోగులు, వారి వ్యాధుల సంక్లిష్టత పెరుగుతున్న తరుణంలో వైద్యులు కూడా మైక్రో సర్జికల్ శస్త్రచికిత్సల్లో నైపుణ్యాలు వెంచుకోవాలని డాక్టర్ శివానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మలక్‌పేట కేర్ ఆసుపత్రిలో మైక్రోవాస్కులర్ సర్జరి నైపుణ్యాల శిక్షణపై వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌లో దేశంలోని వలు ప్రాంతాల నుండి 25మంది వైద్య ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్‌లతో వైద్యులు సర్జరి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవచ్చున్నారు. వివిధ శస్త్రచికిత్సల్లో మైక్రో సర్జికల్స్‌లో అనుభవం వెంచుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరో సైన్స్ విభాగం అధివతి డాక్టర్ రూపేష్‌కుమార్, ఒమేగా హాస్పిటల్ న్యూరోసర్జన్ టి.నరసింహరావు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ అరుణ్ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న హస్త కళాకారుల వస్తు ప్రదర్శన

ప్రదర్శనను తిలకిస్తున్న వినియోగదారులు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: శక్తి శిక్షణ మహిళా శిశు సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు ప్రేమలతయాదవ్, కమిటీ డైరెక్టర్లఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న గాంధీ శిల్పా బజార్‌ను ప్రజలు ఆదరిస్తున్నారని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈనెల 14న మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్‌లో గాంధీ శిల్పా బజార్ పేరున హస్తకళాకారులచే చేసిన చేతి పనుల వస్తువుల ప్రదర్శన విక్రయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఉంచిన దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తయారు చేసిన వస్తువులను ప్రజలు కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో వస్తున్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ నుంచి చెక్క, కర్ణాటక నుంచి పట్టుచీరలు, బీహార్ ప్రాంతానికి చెందిన మధుబని పెయింటింగ్స్, కోలాపూర్ చెప్పులు, గోవా నుండి ఫిష్ వార్లు, పోచంపల్లి పట్టు చీర, ఆంధ్రప్రదేశ్ జనపనార, రాజస్థాన్ జూట్, పటియాలసూట్, జమ్మూకాశ్మీర్ ప్రాంతాల్లోని కార్పెట్,వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు చేసిన ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో ఉంచారు. నగరంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రేమలత యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సూర్యనారాయణ, ఆఫీస్ డెవలప్మెంట్ కమిషనర్ డాక్టర్ కృష్ణచారి, నిర్వాహకులు ఎస్ఎం అలీ, పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : తీగల అజిత్‌రెడ్డి

అజిత్‌రెడ్డిని సన్మానిస్తున్న చౌకి రాజేష్ తదితరులు

మలక్‌పేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మలక్‌పేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేటకు చెందిన బిఆర్ఎస్ నాయకులు చౌకి రాజేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి అజిత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్‌పేట బిఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. విజయంకోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌకి రాజేష్, ప్రణయ్, మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఆర్‌కు పద్మశాలి సంఘం నేతల మద్దతు

బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న పద్మశాలి సంఘం నేతలు

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి చిలుకానగర్ డివిజన్ పద్మశాలి సంఘం నేతలు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం చిలుకానగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు చేర్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నేతలు బండారి లక్ష్మారెడ్డిని కలిసి తమ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పద్మశాలి కులస్థుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అర్థికంగా, సామాజికంగా పద్మశాలి కులస్థులు రాణించాలని సూచించారు. వారికి ప్రభుత్వం నుంచి తగు చేయూత అందిస్తానని బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు సకినాల ప్రసాద్, పి.నర్సింగ్‌రావు, అంజనేయులు, చింటూ, విద్యాసాగర్‌రావు, ఎం.యాదగిరి, సకినాల చందు, లక్ష్మయ్య, గడ్డం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపుదిశగా కృషి చేయాలి : ఎస్వీ

జెండా పండుగ కార్యక్రమంలో టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్వీ కృష్ణప్రసాద్

వనస్థలిపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ నియోజకవర్గం తెలుగు దేశంపార్టీ అభ్యర్థి ఎస్‌వీ కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు హయత్ నగర్ డివిజన్‌లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి పర్యవేక్షణలో డివిజన్ అధ్యక్షులు మరాఠీ భిక్షపతి అధ్వర్యంలో జెండా పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌వీ.కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఎగురవేసి ఎన్నికల శంఖారావం పూరించారు. డివిజన్‌లోని మదర్ డైరీ వద్ద జండా ఆవిష్కరించి బైక్ ర్యాలీలో పాల్గొని వివిధ కాలనీలలో జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఎస్‌పి నాయకులు కాటేపక ప్రవీణ్‌కుమార్ తన మిత్రులతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరడంతో కృష్ణ ప్రసాద్ ఆయనకు నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. అనంతరం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలుగు దేశం జెండా ఎగురవేసే విధంగా పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటగాంధీ, సురేష్ నాయుడు, మల్లేష్‌యాదవ్, సునీల్‌బాబు, వెలగ చంద్రశేఖర్, గద్దె విజయ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గామాతకు నల్ల రఘుమారెడ్డి పూజలు

సైదాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: బైరామల్‌గూడలోని దుర్గామాత మండపంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసుకుంట్ల సతీష్‌గౌడ్ టిల్లు యాదవ్, కల్పన, శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్, శివ, రాహుల్, రాంప్రసాద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్‌కు ఉప్పల ఆర్థిక సహాయం

ఎల్.బి.నగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ఆర్యవైశ్య నిరుపేద కుటుంబానికి చెందిన ఆటోడ్రైవర్‌కు ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాగోల్ ఆర్యవైశ్య ఆటోడ్రైవర్ శేఖర్‌కు మంగళవారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అశోక్ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేసినట్లు శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాగోల్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ గోరంట్ల నవీన్ పాల్గొన్నారు.

మాతృశ్రీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సైదాబాద్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒకటైన సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు కనుల పండువగా జరిగాయి. ఎంవిఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో కాలేజీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా దుర్గామాత పూజలు నిర్వహించి చక్కని బతుకమ్మలను తయారు చేసి ఆట పాటలతో సందడి చేశారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు దాండియా నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి : మైనంపల్లి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: మల్కాజిగిరి యోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడ్డానని అభివృద్ధినిచూసి తనను గెలిపించాలని మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనం పల్లి హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మైనంపల్లి ఆద్వర్యంలో వివిద పార్టీల నుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సుమారు వంద మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని మైనంపల్లి పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. కార్యక్రమంలో నాగప్ప, నరసింహ్మగౌడ్, పిట్ల శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్‌యాదవ్, ఎస్ఆర్ ప్రసాద్, పిట్లల నాగరాజు, శ్రీనివాస్ యాదవ్, కీర్తి గణేష్, నాగమయ్య, సత్యనారాయణ, బాలరాజుయాదవ్, సంతోష్, రాందాస్ తధితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డివిజన్‌లో బిఆర్ఎస్ నేతల ప్రచారం

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ గణేష్‌నగర్,కావేరినగర్, సెవెన్‌హిల్స్ తదితర ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు అరటికాయల భాస్కర్, పోగుల దయాకర్ రెడ్డి, మేకల మధుసూధన్‌రెడ్డి, అన్య బాలకృష్ణ, అల్వాల్ నాగరాజు, కడిగే శేఖర్, పోగుల సోమిరెడ్డి, గుండె రాజు, చిలుగూరి శ్రీకాంత్, మహిళా నేత రాణిరెడ్డి తదితరులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. ఇంటింటికి ప్రచారం నిర్వహించి బండారిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే మైనంపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

మల్కాజిగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ, మీర్జాల్ గూడ చిన్మయ స్కూల్ వద్ద సొమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనగిరి సురేష్‌యాదవ్, శ్రీరామ్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు గురించి ప్రజలకు తీసుకెళ్లి ప్రచారం చేయాలని, రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం మౌలాలి చౌరస్తాలో ఉద్యమకారుడు మదర్‌బాయ్‌తో పాటు మైనార్టీ సోదరులను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. దేవి నవరాత్రుల సందర్భంగా ఓల్డ్ మల్కాజిగిరి రామ్‌మందిర్ దగ్గర మండపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి మైనంపల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా బహార్ ఫంక్షన్ హాల్ ఎదురుగా గ్రౌండ్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలతో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, బికే శ్రీనివాస్, తిరుమలరావు, మహావీర్‌రెడ్డి, విజయమ్మ, సురేందర్, యాదగిరి, విజయవర్ధన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు సన్మానం

సైదాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: బడంగ్‌పేటలో జరిగిన బిజెపి బహిరంగ సభలో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

డిపిఎస్‌లో ముగిసిన సిబిఎస్ఇ క్లస్టర్ వాలీబాల్ టోర్నమెంట్

విజేతలకు ట్రోఫీలు అందజేస్తున్న వెంకట నారాయణ, జ్యోతి తురాగ

సరూర్‌నగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గత మూడు రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిబిఎస్ఇ క్లస్టర్ 7 వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో 155 పాఠశాలల నుండి సుమారు 2500 మంది యువ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో హీల్ స్కూల్ విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించగా నెల్లూరు అక్షర విద్యాలయం వెండిపతకం, కడ్తాల్ ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై స్కూల్ కాంస్య పతకం సాధించాయి. బాలికల విభాగంలో సెయింట్ జాన్స్ మొదటిస్థానం, హైదరాబాద్ డిఎవి స్కూల్ రెండవ స్థానం, కొల్లూరు సమిష్టి ఇంటర్నేషనల్ స్కూల్ తృతీయ స్థానంలో నిలిచాయి. ముగింపు కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి టిఎస్ఆర్టీసి స్పోర్ట్స్ ఆఫీసర్ కె.వెంకటనారాయణ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి తురాగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : చల్లా

వీకర్ సెక్షన్లలో ఆరు గ్యారంటీలపై ప్రచారం చేస్తున్న చల్లా నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ లక్ష్మీ నర్సింహ స్వామికాలనీ, దాసరి నారాయణరావు కాలనీ, న్యూ కమలానగర్ కాలనీ తదితర వీకర్‌సెక్షన్ కాలనీల్లో మంగళవారం తుక్కుగూడ విజయభేరి సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి, ప్రజల భవిత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందనీ ఈ మేరకు ప్రజలు ఆదరించి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామిడి గోపాల్‌రెడ్డి, గంగమ్మ, చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, దేవగోని కృష్ణ, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, నిమ్మల వెంకటేశ్‌గౌడ్, కీసర యాదిరెడ్డి, ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి, ఎరుకల మురళీగౌడ్, పరశురాంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉషశ్రీ ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ

భక్తులకు అన్నం వడ్డిస్తున్న కార్పోరేటర్ పన్నాల, చేవూరి అరుణశ్రీ తధితరులు

నాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: అన్నం పరబ్రహ్మస్వరూపం అనే నినాదంతో ప్రతి పండుగకు వేలాది మంది భక్తులకు అన్న ప్రసాధ వితర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చేవూరి ఉషశ్రీ, చేవూరి అరుణశ్రీ పేర్కొన్నారు. మల్లాపూర్‌లోని దుర్గా భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద చేవూరి ఉషశ్రీ ఆద్వర్యంలో ప్రత్యేక పూజా కార్యాక్రమాలను నిర్వహించి వందలాదిమందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిహాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో చూవురి సుదర్శన్, బంగారాజుతో పాటు బీఆర్ఎస్ డిబిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్‌గౌడ్, కరుణశ్రీ, నాగమణి, క్రాంతి, గౌతమ్, శివ, బాలకృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ నాయకులు నెమలి అనిల్ అమ్మవారిని దర్శించుకున్నారు.

నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి : ఎమ్మెల్యే దేవిరెడ్డి

నాయి బ్రాహ్మణ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: ఎల్‌బినగర్‌లో నాయి బ్రాహ్మణులకు అత్మగౌరవ భవన నిర్మాణానికి కృషి చేస్తామని, అదేవిదంగా ప్రతి నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్‌బినగర్ నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమేళనం కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ప్రతి నాయి బ్రాహ్మణులకు డబల్ బెడ్‌రూంలు ఇప్పిస్తామన్నారు. సిఎం కేసిఆర్ ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని అందులో ప్రతి ఒక్కరికి బీసి బంధు పథకం అందేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో కుల, మత, ప్రాంతం పేరుతో వచ్చే పార్టీ నాయకులను చూసి మోసపోవద్దని, రాబోయో ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ యాదవ్, కమలాసుదీర్‌రెడ్డి, పద్మానాయక్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, రాజు, అంజయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బిజేపి గెలుపులో యువతే కీలకం : సామ

కృష్ణమనాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్న సామ, కొప్పుల

మన్సూరాబాద్, అక్టోబరు 17 ప్రభావార్త: దేశ యువత అభ్యున్నత కోసం ప్రధాని మోడి చేస్తున్న ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని,అందుకు ఆకర్శితులై నేడు యువత బిజేపి పార్టీలో చేరడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజేపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి పేర్కొన్నారు. మన్సూరాబాద్ డివిజన్‌కు చెందిన కృష్ణమనాయుడు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆద్వర్యంలో బిజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సామ మాట్లాడుతూ పార్టీ ఆశయాలు, సిద్దాంతాలు నమ్మి యువత పెద్దఎత్తున బిజేపిలో చేరడం అభినందనీయమన్నారు. అదేవిదంగా రాబోయే 30 రోజులు ఎంతో కీలకమని, ఈ ఎన్నికల్లో ప్రతి యువత కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, రామేశ్వర్, జగన్‌తో పాటు పార్టీలో చేరినవారిలో శివాజీ నాయుడు, లోకేష్, రోహన్, వసీం, ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మహకాళి ఆలయంలో అన్నపూర్ణదేవి అలంకరణ

మహకాళి ఆలయంలో అన్నదానం చేస్తున్న సుర్వి భీష్మగౌడ్ దంపతులు

రామంతాపూర్, అక్టోబరు 17 ప్రభాతవార్త : రామంతాపూర్ శ్రీ మహకాళి ఆలయంలో దసరా నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటి నేత సుర్వి భీష్మగౌడ్ దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్, ఆర్‌టిఒ రవీందర్‌గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొని పూజలు నిర్వహించారు. మంగళవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణదేవిగా అలంకరించినట్లు తెలిపారు. 18న గాయత్రిదేవిగా, 19న లలిత త్రిపుర సుందరిదేవిగా, 20న మహా సరస్వతిదేవిగా, 21న మహలక్ష్మిదేవిగా, 22న మహాదుర్గాదేవిగా, 23న మహిశాసురమర్థినిగా, ఈనెల 23న శ్రీ ర